ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం.మీ వరకు సెం.మీ 18 4-00
కంట్రాక్టు 250 సెం.మీ 12 వేలకు 3-00
కంపెనీ డిండరు కోర్టునోటీసులు - 5-00
కంపెనీ ఆర్థికోపన్యాసాలు సెం.మీ రు 4-00
ప్యానల్స్: క్యాబినెట్ రు 80/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 వేలకు రు 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112614

అందమైన వస్త్రాలు
కనులపండువైన నమూనాలు
బనారస్, బనారస్‌సిల్క్, బనారస్ కాటన్ బనారసీ
బార్డర్ చీరెలు
బనారస్ శారీ షో రూమ్
హిమాయత్‌నగర్: ఎల్‌బి5 సిబ్-నేచన్ ప్రక్కన
హైదరాబాద్ ఫోన్ - 57603
(బనారస్: మహమ్మద్ యాకూబ్
అండ్ సన్స్: బ్రాంచి)

సంపుటి 12 : సంచిక 161 * సికిందరాబాద్ 14—3—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

'మనపై మరో దేశం పెత్తనం చెలాయించడానికి ప్రయత్నిస్తే సహించము'

రాష్ట్రపతి ఉద్ఘాటన: నాయకత్వ కాంక్ష మనకు లేదని స్పష్టీకరణ

'ఆర్థిక స్వరాజ్య' సాధనకై పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్.ఐ, వి.టి.ఐ)

ఏలాటి షరతులులేకుండా ముఖాముఖి చర్చలద్వారా భారతదేశం చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ అంగీకారం తెలుపగలదనీ, ఉపఖండంలో మారిన పరిస్థితులను గుర్తించగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఆశాభావం ప్రకటించారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తానీ సైన్యం లొంగిపోయిన వెంటనే భారతదేశం ఏకపక్షంగా యుద్ధ విరమణ ప్రతిపాదన చేయడంతో పాకిస్తాన్ రూపాన్ని కలవరించాలనే ఉద్దేశం లేదని స్పష్టంగా రుజువైందని రాష్ట్రపతి పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

షేక్ ముజిబుర్‌రహమాన్ నాయకత్వం క్రింద స్వతంత్ర రాజ్యంగా బంగ్లాదేశ్ అవతరణను ఉపఖండం చరిత్రలో ప్రముఖ సంఘటనగా అభివర్ణిస్తూ శక్తివంతమైన, శాంతిభరితమైన, స్వేచ్ఛాపూర్వక బంగ్లాదేశ్ మూలంగా ఉపఖండంలో యావదాసియాలో సుస్థిరతకు దోహదంచేయగలదని రాష్ట్రపతి చెప్పినపుడు సభ్యులు పలువురు బల్లలు చరిచారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని అడ్డుకున్నారు.

ప్రపంచ శక్తుల స్వరూపంమారిపోతున్నదనీ అగ్రరాజ్యాలమధ్య సంబంధాలు, యితర దేశాల మధ్య సంబంధాలు మార్పు చెందుతున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగాన్ని చదివినంతసేపూ మార్క్సిస్టుపార్టీ సభ్యులు అంతరాయం కల్పించారు. పశ్చిమ బంగాల్‌లోను, మరికొన్ని రాష్ట్రాలలోను ఎన్నికలలో మోసం జరిగిందని చెబుతూ మార్క్సిస్టులు నినాదాలు చేస్తూ ఉన్నారు.

ప్రజాస్వామిక హక్కులకోసం, ప్రాథ

(మిగతా 2వ పేజీలో)

పోటీలకు, వాటి పెత్తనానికి నిలయంగా తయారు కారాదనే భారతదేశం కోరుతున్నదని వివరించారు.

సాయుధ సంపత్తులకు అలవాలం కాకుండా, శాంతి సహకారం ప్రాతిపదికగా యీ ప్రాంతం అభివృద్ధి చెందడమే భారతదేశ అభిమతమని శ్రీగిరి చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇటీవల వ్యక్తపరచిన అభిప్రాయాలను అన్యాయదేశంగా ప్రసావించి సైనిక నపఉద్దేశ్యాలతో పరిణ తమతమ పలుకుబడి విస్తరణకు ప్రాంతాలను పంచుకునే ప్రయత్నం జరుగుతోందని రాష్ట్రపతి పార్టీలపై బాణం సంధించారు.

ప్రపంచ శక్తుల స్వరూపంమారిపోతున్నదనీ అగ్రరాజ్యాలమధ్య సంబంధాలు, యితర దేశాల మధ్య సంబంధాలు మార్పు చెందుతున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగాన్ని చదివినంతసేపూ మార్క్సిస్టుపార్టీ సభ్యులు అంతరాయం కల్పించారు. పశ్చిమ బంగాల్‌లోను, మరికొన్ని రాష్ట్రాలలోను ఎన్నికలలో మోసం జరిగిందని చెబుతూ మార్క్సిస్టులు నినాదాలు చేస్తూ ఉన్నారు.

ప్రజాస్వామిక హక్కులకోసం, ప్రాథ

(మిగతా 2వ పేజీలో)

నాయకత్వ ఎన్నిక శుక్రవారానికి వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 13

నాయకత్వ ఎన్నికకోసం (16వ తేదీ గురువారంనాడు జరగవలసిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఒకరోజు వాయిదావేసారు ఇప్పుడు సమావేశం శుక్రవారంనాడు. మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది

ఆదాయంపన్ను విధింపు పరిమితిని 6 వేలకు పెంచే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 13

ఆదాయం పన్ను విధింపు విధానాలలో ఈ సారి బడ్జెట్‌లో కొన్ని మార్పులు ఉండవచ్చునని ఆర్థిక నిపుణులు ఊహిస్తున్నారు ఆదాయం పన్ను చెల్లించవలసిన పరిమితిని పెంచవచ్చుననీ 6000 నుండి 10,000 రూపాయల ఆదాయాల వారిపై విధించే పన్నులను మట్టుకు మార్చవచ్చుననీ వారు భావిస్తున్నారు.

ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్నులను ఎక్కువ విధించకపోవచ్చుననీ బంగ్లాదేశ్ కాందిశీకుల ఖర్చు భరించడానికి వేసిన పన్నులేకుండవచ్చునని అనుకొంటున్నారు.

పార్లమెంటు సమావేశంలో గందరగోళం

ఎన్నికలు అన్యాయపూరితమైన రీతిలోజరిగాయని విమర్శిస్తూ, మార్క్సిస్ట్‌ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులవాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 10
(యు.ఎన్.ఐ, వి.టి.ఐ)

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో నేడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రసంగించిన శిలనిముషాలసేపు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో, ఎదురెదురే కుండా ఎగతాళి చేసిన అనంతరం మార్క్సిస్టు, ఫార్వర్డ్‌బ్లాకు సభ్యులువాకౌట్ చేసారు.

"ఇవి పూర్తిగా అన్యాయ పూరితమైన ఎన్నికలు" "పాసిజంవంటి ఈ పోలీసు రాజ్యాన్ని నశించాలి" "ప్రజాస్వామ్యాన్ని బానీ పెట్టిన హంతకుల" అని వారు నినాదాలు చేసారు.

కొందరు మార్క్సిస్టు సభ్యులు వాకౌట్ చేస్తున్నప్పుడు కేంద్ర విద్యాపంత్రి శ్రీ సిద్ధార్థశంకరరే మాట్లాడుతూ ఉండగా ఇతర కాంగ్రెస్ నాయకులు బల్లలు గుద్దుతూ గోలచేసారు.

కొందరు మార్క్సిస్టు సభ్యులు శ్రీ గిరిని ఉద్దేశించి "మీరు నశించాలి" అని నినాదాలు చేసారు.

"ఈ ప్రభుత్వానికి సహాయపడేవారు"

(మిగతా 2వ పేజీలో)

పోటీ చేసిన 10 మంది ముఖ్యమంత్రులు తిరిగి ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్ ఐ)

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్ర సిన్హా ఎన్నిక కావడంతో అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసిన మొత్తం 10 మంది ముఖ్యమంత్రులు గెలిచారు.

శ్రీ సిన్హా కోక్రాఝార్ నియోజకవర్గంలో మార్క్సిస్టు అభ్యర్థిని వోడించారు.

మేఘాలయ ముఖ్యమంత్రి విలియం సంగ్మా కాశ్మీర్ ముఖ్యమంత్రి మీర్‌కాసిమ్ ఇద్దరికీ పోటీలేకుండా ఎన్నికయ్యారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేథి, పోటీచేసిన రెండు నియోజకవర్గాలలోను గెలిచారు.

బంగ్లాదేశ్‌కు స్విట్జర్లాండ్ గుర్తింపు

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్.ఐ.)

స్విట్జర్లాండ్ నేటి రాత్రి బంగ్లాదేశ్‌ను గుర్తించింది.

మహారాష్ట్రలో పార్టీ నాయకుడుగా నాయక్ తిరిగి ఎన్నికయే సూచన

బొంబాయి, మార్చి 13 (యు.ఎన్.ఐ)

లెజిస్లేచర్‌పార్టీ కొత్త నాయకుని ఎన్నుకోవడానికై మహారాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ రేపు ఇక్కడ సమావేశమవుతుంది.

శ్రీ వి. పి. నాయక్ తిరిగి నాయకుడుగా ఎన్నిక కావడం ఖాయమని నేటి రాత్రి సూచనలు తెలిసాయి.

స్థూలంగా ఏకీభావ సాధన పద్ధతికి అంజయ్య వర్గవిముఖత

హైదరాబాద్, మార్చి 13 (యు.ఎన్.ఐ)

నాయకున్ని ఎంపికచేసే పని ఇటు జాతీయపరంగా కాంగ్రెస్ పార్టీకి గానీ అటు ప్రధాని ఇందిరకుగానీ పూర్తిగా వదలివేయాలని ఇటీవల టి. అంజయ్య నాయకత్వాన ఢిల్లీవెళ్ళిన తెలంగాణా కాంగ్రెస్ నాయకుల ప్రతినిధివర్గం కేంద్ర నాయకులను కోరినట్టు తెలిసినది.

స్థూలంగా సాధించిన ఏకీభావమని చెప్పి పార్టీసభ్యులపై దుడ్డే పాతపద్ధతిని స్వస్తి చెప్పాలనీ, ఈపద్ధతివల్ల మేలుకంటె కీడే ఎక్కువ అని అనుభవం రుజువు చేసిందనీ, ఇటు కాంగ్రెస్ పార్టీ పనిగానీ అటు ప్రభుత్వం పనిగాని సాఫీగా సాగకుండా తయారైనదనీ ఈ ప్రతినిధివర్గం కేంద్ర నాయకులకు స్పష్టం చేసినది.

శ్రీ టి. అంజయ్య నేటి సాయంత్రం ఢిల్లీ నుండి తిరిగివచ్చిన తరువాత ఇక్కడ యు. ఎన్. ఐ. వికేతరితో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు. నాయకత్వం ఎన్నిక విషయంలో ప్రధాని ఏమి చెప్పినా శిరసావహించడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు శ్రీ టి అంజయ్య చెప్పారు

మన రాష్ట్రంలో కాంగ్రెసు పునర్విజయానికి ప్రధాని ఇందిర ప్రధానపాత్ర కారణం కాని ఏ ఒక రాష్ట్రనాయకుని మనత కాదని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలలో బలాబలాలు

రాష్ట్రం పేరు	మొత్తం స్థానాలు	పోటీచేసిన స్థానాలు	కాంగ్రెస్	సి.పి.ఐ	స్వతంత్ర	జనసంఘ్	సి.పి.ఎం	సోషలిస్టు పార్టీ	డి.ఎం.కె	ఇతర పార్టీలు	ఇండిపెండెంట్లు
ఆంధ్రప్రదేశ్	287	287	219	...	2	...	7	...	1	5 (టి.పి.ఎన్2)	53
అస్సాం	144	112	94	...	...	...	3	4	...	6	5
బెంగాల్	284	110	87	...	...	...	10	...	3	3	7
బీహార్	318	260	136	19	2	23	32	24	...	14	10
ఢిల్లీ	56	56	44	2	...	5	3	...	...	1	1
గుజరాత్	168	167	139	16	...	3	1	...	...	...	8
హర్యానా	81	80	51	12	...	2	...	...	...	4	11
మహారాష్ట్ర	270	270	222	...	...	5	2	1	3	12	25
మధ్యప్రదేశ్	296	296	220	...	...	48	3	7	...	...	18
మైసూరు	216	216	165	24	...	...	3	3	...	6	15
పంజాబ్	104	104	66	...	...	...	10	1	...	24	3
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	...	...	10
జమ్మూ-కాశ్మీర్	75	50	36	...	...	3	...	...	...	5	6
హిమాచల్‌ప్రదేశ్	68	65	51	...	...	5	...	...	1	1	7
గోవా	30	30	1	...	...	...	...	...	...	28	1
మణిపూర్	[illegible]	48	16	1	...	...	3	1	...	16	11

1875 కోట్లు అనుబంధ పద్దులు లోకసభలోప్రతిపాదన

న్యూఢిల్లీ మార్చి 13 (పి.టి.ఐ)

18.5 కోట్ల 74 లక్షల అదనపు వ్యయంతో కూడుకున్న సప్లిమెంటరీ పద్దులను నేడు లోక్‌సభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి కె. ఆర్ గణేశ్ ప్రతిపాదించారు.

ఈ అదనపు వ్యయం రెవిన్యూఖాతాపై 405 కోట్ల 16లక్షలు, పెట్టుబడులఖాతాపై 1201 కోట్ల 98 లక్షలు రుణాలు అడ్వాన్సుల చెల్లింపు ఖాతాపై 268 కోట్ల 91 లక్షలని ఈ పద్దులలో చూపించారు

ఈ అదనపు ఖర్చులకై ద్రవ్యాన్ని ఆదాయం, బహిరంగమార్కెట్ల లభించే నిధులనుండి 1295 కోట్ల 86లక్షలమేరకు నగదు నిల్వలనుండి 479 కోట్ల 86 లక్షల మేరకు సమకూర్చుతారు.

రెవిన్యూఖాతాపై అదనపు వ్యయంలో 177 కోట్ల ఒక లక్ష రక్షణశాఖలపై సైన్యంపై 145 కోట్ల 4లక్షలు, రోజువారీపై 8 కోట్ల 19 లక్షలు, విమానదళంపై 5.11 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసారు 8 కోట్ల 59 లక్షలను తాత్కాలిక సహాయం క్రింద చెల్లించారు. సైనిక సామాగ్రి, సైనిక దస్తులకై 119 కోట్ల 71 లక్షలను ఖర్చుచేసారు

ఎగుమతులు పద్దులలో భాగంగా రాష్ట్రాలకు అదనంగా చెల్లించడానికి 52 కోట్ల 44 లక్షలను ఖర్చు చేస్తారు బంగ్లాదేశ్‌కు తక్షణ సహాయంగా 40 కోట్లను ఇస్తారు భారత ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు సబ్సిడీగా 16 కోట్ల 50 లక్షలు. ట్రాక్టరు పిల్సు మీద చెల్లించవలసిన సర్చార్జీలు మరికొన్ని ఇతర పద్దులను 55 కోట్ల 80 లక్షలను కేటాయించారు.

పెట్టుబడుల ఖాతా క్రింద 947 కోట్ల 46 లక్షలను భారత రీఫైన్స్, భారత్ పెట్రోలియం, మైసూరు బిరాన్ అండ్ కెమికల్స్, హిందూస్థాన్ షిప్‌యార్డ్, హిందుస్థాన్ కాపర్ ఫీడ్ వినియోగిస్తున్నారు 45 కోట్ల 4 లక్షలను విదేశాల నుండి ఎరువులను దిగుమతిచేసుకొనడానికి 19 కోట్ల 20 లక్షలను హిందుస్థాన్ మెషిన్ టూల్స్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ మీద ఒక కోటి 77 లక్షలను ట్రాక్టర్స్ పెట్రోలియర్స్ కెమికల్స్ మీద వినియోగించుతారు

రుణాలు అడ్వాన్సుల ఖాతా క్రిందచేసే ఖర్చులో 19 కోట్ల 41 లక్షలను బంగ్లాదేశ్‌కు రుణంగా ఇస్తారు

18 ఏండ్ల వారికి ఓటు హక్కు. ఇవ్వాలన సిఫారసు

పార్లమెంటు జాయింట్ కమిటీ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్.ఐ)

వచ్చేనెలమీద సంవత్సరాల వయస్సు వచ్చిన వారికి ఓటు హక్కును ఇవ్వాలని ఎన్నికల జాతీయతకు సవరణలను ప్రతిపాదించు దానికై పార్లమెంటు ఏర్పాటు చేసిన జాయింట్ కమిటి సిఫారసు చేసినది.

ప్రస్తుతం మన దేశంలో 21 సంవత్సరాల వయస్సుకలవారికి ఓటు హక్కు కలదు.

మాజీ న్యాయ శాఖ మంత్రి జగన్నాథరావు నాయకత్వంలోకల ఈ కమిటి యీ సందర్భంగా రాజ్యాంగం 326వ ప్రకరణను సవరించాలని సూచించినది.

నేడు లోకసభకు అందచేసిన ఈ కమిటి నివేదికలో ఓటు హక్కును 18 సంవత్సరాల వయస్సుకలవారికి ఇవ్వాలనే సమస్య కొంత కాలంగా ప్రాధాన్యం వహిస్తున్నదని పేర్కొన్నారు.

ఓటు హక్కును 18 సంవత్సరాల వయస్సువచ్చిన వారికి ఇవ్వడంవల్ల పలు సమస్యలు బయలుదేరతాయని ఈ కమిటి సభ్యులు కొందరు అభిప్రాయ పడినారు.

ఓటు హక్కు వయస్సును తగ్గించడం వల్ల ఓటర్ల సంఖ్య విపరీతంగా పెరుగుతుందని విద్యార్థులలో ఇప్పటికన్నా పార్టీ

(మిగతా 2వ పేజీలో)

విధానపరిషత్తు అధ్యక్షుడువికి రంగారెడ్డి రాజీనామా సమర్పణ

హైదరాబాద్, మార్చి 13

గిద్దలూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర విధాన సభకు ఎన్నికయిన శ్రీ పిడతల రంగారెడ్డి విధాన పరిషత్తు అధ్యక్షుడుగా విధాన పరిషత్ సభ్యత్వానికి నేడు రాజీనామా సమర్పించారు

శ్రీ రంగారెడ్డి తమ రాజీనామాను తన్ని విధాన పరిషత్తు ఉపాధ్యక్షుడు ముఖర్జీ పేరు అందచేశారు ఆయన లోయర్ రాష్ట్ర గవర్నర్ బంధువులాయి దేశాయి, ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని తిలపడ కాని సంప్రదించారు.

పిడతల రంగారెడ్డి కల్వకుర్తి జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి 1966 మే లో విధాన పరిషత్తుకు ఎన్నికయినారు. 1968 జూలై 15వ తేదీన విధాన పరిషత్ అధ్యక్షునిగా ఎన్నికయినారు

హనుమయ్య రాజీనామా

గుంటూరు మార్చి 13 (పి.టి.ఐ)

గుంటూరు నియోజకవర్గంనుండి పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చేబోలు హనుమయ్య గుంటూరు పురపాలక సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు.

మార్క్సిస్టులు చిత్తుగా ఓడిస్తూ బెంగాల్‌లో కాంగ్రెస్ విజయాలు

న్యూఢిల్లీ, మార్చి 13

ఎన్నికలు జరుగుతున్న పదహారు రాష్ట్రాలలో ఇప్పటికే పది రాష్ట్రాలలో అధికారం సాధించిన కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుల ఓటు కోటలను కూల్చివేసి విజయ పతాకం ప్రదర్శిస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో రాత్రి పదకొండు గంటల వరకు ప్రకటించిన 108 స్థానాలలోకాంగ్రెస్ ఒంటరిగా 56 స్థానాలను, దగ్గర సీట్ల ప్రజాస్వామిక సంఘటన నమాచరులలో కలసి 93 స్థానాలను గెలుచుకున్నది పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం 250 స్థానాలు గలవు

పశ్చిమ బెంగాల్‌లో ఫలితాలు ప్రకటిస్తున్న ప్రకటిత స్థానాలలోను పనిమిది స్థానాలను గెలుచుకుంటున్న కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల కంటె ఈ విషయంలో ఏ విధంగానూ తీసిపోలేదు కాంగ్రెసు ఈ విధంగా సాధించిన పెక్కు స్థానాలు లోగడ మార్క్సిస్టు పార్టీకి చెందినవే

నేడు ఓడిపోయిన ప్రముఖులలో పోలీసు యూనిటి సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ కార్మిక మంత్రి "పెరూ" పితామహుడు శ్రీ సుబోధ్ బెనర్జీ కలకత్తా నగరమేయర్ శ్రీ శ్యాం సుందరకొండ (ఫార్వర్డ్ బ్లాక్ మాజీమంత్రి శ్రీ కృష్ణ యాలాల్ భూటా బాద్ (ఫార్వర్డ్ బ్లాక్) సమ్మిళిత కార్మిక నాయకుడు అతిన్ భట్టాచార్య కూడా ఉన్నారు.

నేడు గెలుపొందిన ప్రముఖులలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ విజయ సింగ్ నహార్, మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బోమనాథ్ లాహిరి ఉన్నారు

పంజాబ్

పంజాబ్ అసెంబ్లీలోని మొత్తం 104 స్థానాలలో అర్ధరాత్రి సమయానికి అధికారం ఆరు స్థానాలను గెలుచుకోవడంతో బద్ధ్వ పక్షాన్నిముగించి కాంగ్రెస్‌పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంది కాంగ్రెస్‌పార్టీ దాడికి గురయిన అకాలీదళ్ అనుసంధాన ఈ దెబ్బకు తట్టుకోలేక దామాషాపద్ధతిలో మాత్రమే మిగిలిపోయింది

కాంగ్రెస్‌లో కొంగు మాడి వేసుకున్న మితవాద కమ్యూనిస్టుల బలం కూడా ఇందిరా ప్రభావతరంగం పుణ్యమా అని రెట్టింపయినది

లోగడ 59 స్థానాలను గెలుచుకున్న అకాలీదళ్ ఇప్పుడు పరుగు 23 స్థానాలు మాత్రమే సాధించింది.

ముఖ్య మంత్రి స్థానాలలో పోటీ చేసిన జస్టిస్ గుర్నామ్ సింగ్ ఓడిపోయి నియోజకవర్గంలో కూడా గెలుపొందలేదు మార్క్సిస్టుపార్టీ ఒకటి స్థానాలలో ఆధిక్యతను సంపాదించింది

హర్యానా

హర్యానాలో రాత్రి 11గంటల నుండి యానికి ఫలితాలు ప్రకటించినస్థానాలలో 61 స్థానాలను గెలుచుకొని అంగీకారి ఈ రాష్ట్రంలో పూర్తి మెజారిటీ

(మిగతా 5వ పేజీలో)

ప్రజాస్వామ్యపద్ధతులపై పరిమితం కారాదని మార్క్సిస్టుల యోచన

న్యూఢిల్లీ మార్చి 13 (యు ఎన్ ఐ)

పేద ఉద్యమాలలో ఇకముందు ప్రజాస్వామ్య పద్ధతులపై మాత్రమే కట్టుబడి ఉండరాదనీ ఇతర మార్గాలు కూడా అనుసరించాలనీ మార్క్సిస్టు పార్టీ యోచిస్తున్నది

ఆలిండియా మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం సూచనగా చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగానికి తాము అంతరాయం కలిగించడానికి ప్రయత్నించడం తాము అనుసరించవలసిన కొత్త పద్ధతులలో భాగం మాత్రమేనని ఆయన చెప్పారు.

మంత్రి పదవికి వాసుదేవరావు రాజీనామా ఆమోదం

హైదరాబాద్, మార్చి 13 (పి.టి.ఐ.)

ఎన్నికలలో ఓడిపోయిన కారణంగా సమాచారశాఖ మంత్రి పదవికి శ్రీ అర్కలగుడ వాసుదేవరావు సమర్పించిన రాజీనామాను గవర్నర్ ఆమోదించారు

ఇంతవరకు శ్రీ వాసుదేవరావు నిర్వహించిన శాఖలను ఇప్పుడు ముఖ్యమంత్రి శ్రీపి.వి.నరసింహారావు చేపట్టారు.

గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థులకు పి.వి. అభినందన

హైదరాబాద్ మార్చి 13 (యు. ఎన్.ఐ)

రాష్ట్ర విధానసభకు ఎన్నికైన 219 మంది కాంగ్రెసు అభ్యర్థులను ఆదివారం ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు సమావేశపరచి అభినందించారు

విజ్ఞాన కళా కేంద్రం (రిజిస్టర్డు)
10-3-419/1 శీలభవన్ హైదరాబాదు ఫోన్ నంబరు 42187
12వ వార్షికోత్సవ కార్యక్రమములు
"గాంధీ భవన్" హాలులో జరుపబడును
14-3-72 మంగళవారం
సాయంత్రం 6 గంటలకు
శ్రీ కె. వి. యల్ నరసింహం
(ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి) గారిచే ప్రారంభోత్సవము చేయబడును
6-30 గం॥ నుండి 8-00 గంటవరకు
"జానపద సంగీత కచేరి"
సీత అండ్ అనూరాధ పార్టీ వారచే
8-30 గంటలకు
కుమారి రతి హెచ్ ఎస్.ఎ.
కుమారి సీత అండ్ కమల పార్టీ వారచే
"కూచిపూడి భరత నాట్యం"
16-3-1972
రాత్రి 7-30 నిలకు
అంధ అరిస్సు అసోసియేషన్ (రజిస్టర్ 65/51) వారచే
"పురుషోత్తము"
(పలు సన్నివేశాలతో హాస్యరసము)
పి.పి.పి నరసింహమూర్తి
టి. వి. రంగారావు
కలియపూడి వరలక్ష్మి
టి. శేషారావు
శ్రీమతి సూర్యకాంత్ కుమారి
మరియు ఇతరులు
సభ్యులకు ప్రవేశము ఉచితము
యితరులకు 14-3-72 రు 5/-, 3/-, 2/-
15-3-72 రు 10/-, 5/-, 3/-
విజ్ఞాన కళా కేంద్ర సభ్యులుగా చేరండి

పంచాంగం

మంగళవారం, మార్చి 14

శ్రీ శ్రీశ్రీ చాంద్రమాన విరోధికృత్‌నామసంవత్సర ఫాల్గుణ కృష్ణ చతుర్థశి రాత్రి గం. 8-13 ని॥ వరకు తదుపరి అమావాస్య శతభిషం. రాత్రి గం 10-25 ని॥ వరకు. తర్వాత పూర్వాభాద్ర వర్జ్యం ఉదయం గం. 6-59 ని॥ నుండి గం. 8-27 ని॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములూ, ఉద్యోగప్రయత్నములూ, స్పెక్యులేషన్‌లు, కీదారంగసంబంధ విషయములూ, గృహనవీకరణందు మార్పులూ, వ్యాపార విషయములకు శుభము కాదు

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు వాహనములు కొనుగోలు చేయుటకూ: ప్రయాణములూ. ఉద్యోగ ప్రయత్నములూ స్పెక్యులేషన్‌లూ, బహిరంగ సభలకూ శుభముకాదు

వ్యాపారరంగం:- వెండి బంగారములు యథాతథముగానుండును. నూనెలు హెచ్చిగింపులు. వత్తి, జనపనార, స్టాకులు షేర్ల ధర తగ్గును

ఆంధ్రభూమి

మంగళవారం, 14 మార్చి 1972

కాంగ్రెస్‌పార్టీ "జగన్నాథ రథచక్రాలు"

కాంగ్రెస్ "జగన్నాథ రథం" ఎన్నికల తిరనాళలో నిరాఘాటంగా అరివీరభయంకరంగా, ముందుకు సాగిపోతున్నది:- రథచక్రాల క్రింద అన్ని ప్రతిపక్షాలూ నలిగి, శిథిలమై, తుత్తునీయలైనాయి:- కొమ్ములుతిరిగిన రాజకీయరంగ ధౌరేయులందరూ నిహతులైనారు:- కాంగ్రెస్ "జగన్నాథ రథం" ప్రచండవేగంతో పయనిస్తున్నది:- ఊహకందని వింత:- ప్రేక్షకులకు దిగ్భ్రాంతి:- ప్రతిపక్షాలకు అంతులేని నైరాశ్యం:- ఉక్రోషం:- ఐతే. ఉక్రోషం ఎవరిమీద:- రథాన్ని అంతజోరుగా, బలంగా ఉత్సాహంగా లాగుతున్న కోట్లాది ప్రజల మీదనా?

పార్లమెంట్ ఉభయసభల బడ్జెట్ సమావేశాలను నిన్న ప్రారంభించినూ, రాష్ట్రపతి శ్రీ వి వి. గిరి ప్రసంగిస్తూండగా మార్క్సిస్టు, ఫార్వర్డ్‌బ్లాక్, పార్టీల సభ్యులు గలభా చేశారు:- అరిచి కేకలువేశారు:- రాష్ట్రపతి ప్రసంగించిన 35 నిముషాలసేపూ సభలో గందరగోళం జరిగింది:- రాష్ట్రపతి సభకువచ్చి ఆశీనులవగానే, మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ ఏ. కె గోపాలన్ లేచి, "సార్:- మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరమపదించిందని తెలియచేయడానికి చింతిస్తున్నాను."- అన్నారట:- వెంటనే కాంగ్రెస్ సభ్యులు నిరసనతెల్పారు:- వారూ, వీరూ, కంఠాలు హెచ్చించారు:- మార్క్సిస్టు, ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు వాకౌట్ చేశారు.

మార్క్సిస్టుల ఉక్రోషం ఎవరిమీద?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంవట్ల మార్క్సిస్టుల "ఆషాఢ భూతి" ప్రేమ జగద్విదితం:- మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం క్షేమంగా, ఆరోగ్యంగా ఉందో, లేక మందానపడిందో, ఒకవేళ కనుమూసిందో, నిర్ధారించవలసింది మార్క్సిస్టులు కారు:- ఇంకెవరైనా విమర్శిస్తే బహుశా కొంతవిలువ ఉండేది:- ప్రజాస్వామ్య భవితవ్యాన్ని తలుచుకుని, మార్క్సిస్టులు "మొసలికన్నీళ్లు" విడిస్తే, దృశ్యం హాస్యాస్పదంగా కనిపిస్తుంది.

శ్రీ గోపాలన్‌గారి ఉక్రోషం, నైరాశ్యం రెండూ ఆయన పార్టీ నిస్సహాయతనుండి ఉద్భవించాయి:- మార్క్సిస్టుపార్టీని ఎన్నికలలో దేశవ్యాప్తంగా ప్రజలందరూ తిరస్కరించారు:- తక్కిన ప్రతిపక్షాలన్నింటితోపాటు మార్క్సిస్టులు సైతం కాంగ్రెస్ రథ చక్రాలక్రిందపడి నలిగిపోయారు.

కాంగ్రెస్ జైత్రయాత్ర కనీవినీ ఎరుగనంతజోరుగా ముందుకు సాగుతున్నది:- రాష్ట్రం తరువాత రాష్ట్రాన్ని సంపూర్ణంగాటయిస్తూ పోతున్నది:- జగన్నాథ రథం ఆగడంలేదు:- అలాంటిలాంటి విజయమా?- ప్రతిపక్షాలన్నింటినీ కూకటివేళ్ళతో పెకలించి అవతల పారేసింది:- ఇదొక మహాప్రభంజనం:- ప్రతిపక్షాల అతిరథ మహారథులందరూ నేలకొరిగారు:- ఏ రాష్ట్రాన్ని తీసుకున్నా, మెజారిటీ యింతా అంతా కాదు:- కొల్లలు:- కాంగ్రెస్‌కు విజయం లభించడం ఖాయమని ఎన్నికలకుముందు అందరూ అంగీకరించినా, దేశంలో ప్రతిపక్షమనేది ఇంచుమించు లేకుండా తుడిచిపెట్టే విజయాన్ని కాంగ్రెస్‌కు ప్రజలు చేకూరుస్తారని కలలోకూడా ఎవరూ ఊహించలేదు:- ఏం జరిగిందనలు?- ఒకటి రెండు రాష్ట్రాలుకావు:- వోటర్లు సర్వత్రా ఒకేవిధంగా అనుస్పందించారు.

క్రిందటి సంవత్సరం లోక్‌సభకు జరిగిన అర్థాంతర ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మరపింపచేసే విజయపరంపర సాధిస్తున్నది కాంగ్రెస్:- లోక్‌సభ ఎన్నికల్లో జాతీయసమస్యలు ప్రాముఖ్యం వహిస్తాయి:- విధానసభ ఎన్నికలు అలాంటివి కావుగదా?- భిన్న రాష్ట్రాలలో భిన్న సమస్యలుంటాయి:- యథార్థ రాజకీయపరిస్థితులు వేర్వేరు:- ఐనా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రజలూ [ఇంతవరకూ] ఒకేవిధంగా అనుస్పందించారు.

సుస్థిరప్రభుత్వాలు కావాలని అందరూ కోరుకుంటున్నారు:- 1967 నుండి 1971 వరకూ దేశమంతటా అలముకున్న రాజకీయ గందరగోళం, ప్రతిపక్షాల బాధ్యతారహిత ప్రవర్తన, ప్రజలకు చక్కని గుణపాఠం నేర్పాయి:- అంతా నిజమేగాని, నేటి పరిణామానికి అదొక్కటే కారణం కాదు.

యుద్ధవిజయ ప్రభావమా?- ప్రధాని శ్రీమతి గాంధీగారి నాయకత్వంవట్ల ప్రజలకున్న సంపూర్ణ విశ్వాసమా?

అవన్నీ పనిచేశాయి:- ఐనప్పటికీ, స్థానికసమస్యలేమైనాయి?- ప్రతిపక్షాలను సమూలంగా ఎందుకు తుడిచిపెట్టేశారు వోటర్లు?

జవాబులు అంతసులభంగా దొరకవు:- కొంచెం వేడిచల్లారి, తుమారం అణగారి, దృశ్యం యింకొంచెం స్పష్టంగా కనబడేవరకూ నిరీక్షించాలి.

మన రాష్ట్రాన్ని తీసుకుందాము:- కాంగ్రెస్‌కు 219 సీట్లు లభించాయి:- 5గురు "ఇండిపెండెంట్లు" గెలిచారు:- వారిలో ముగ్గురు, ముస్లిమ్ "ముస్లీస్" లను మినహాయిస్తే తక్కిన 53గురిలో అత్యధికులు నిజానికి తిరుగుబాటు కాంగ్రెస్ నాయకులు:- ఎన్నికలకు పూర్వం వాళ్లు కాంగ్రెస్‌పార్టీ సభ్యులేగాని, వేరే ప్రతిపక్షాల వారు కారు:- ప్రతిపక్షాలవారికి కేవలం 12 సీట్లు మాత్రమే లభించాయి:- పార్టీ అధినేతలు ఓడిపోయారు:- శ్రీ గౌతుల్చన్న, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, పరాజితులైనారంటే, యింత వరకూ రాజకీయాలతో ముఖపరిచయంకూడాలేని యువతరంవారు కాంగ్రెస్ టికెట్ పైగెలిచారంటే, సాంఘిక, రాజకీయ, వాతావరణంలో ప్రజల ఆలోచనాసరళిలో, రసాయనికమైన మార్పులేవో వచ్చాయి:- సందేహం లేదు

మామూలు సంజాయిషీలు చాలవు:- "అంతా శ్రీమతి ఇందిర ప్రభావం"— "కాంగ్రెస్‌వాళ్లు కోట్లకొలదీ డబ్బు ఖర్చుపెట్టారు"— —"అవినీతికి పాల్పడ్డారు," —యిలాంటి జాష్యాలు, సంజాయిషీలు, బహుళంగా విన్పిస్తున్నాయి:- వీటన్నింటిలోనూ కొంత యథార్థం ఉంటుంది:- వీటన్నింటినీ కలిపినా, సమగ్రవగాహనకు తోడ్పడవు:- సమాధానాలు దొరకని శేష ప్రశ్నలు చాలాఉన్నాయి

అన్నింటికీ, "శ్రీమతి గాంధీ మహాత్మ్యం"- అని సంజాయిషీ యిచ్చుకుని సంతృప్తిపడడం మానసిక అలసత్వం:- శ్రీమతి గాంధీ మహిమ కొంతవరకే పనిచేస్తుంది:- ఎన్నికలలో అవినీతి, అక్రమ విధానాలూ, ధనసంచుల గుమ్మరింతా,- యివన్నీ సరికొత్తగా దాపురించిన యీతిబాధలని చిత్రిస్తూ గోలచేయడం అతి గడుసుతనం:- మొదటినుండీ వస్తున్నవే:- అన్ని రాజకీయ పార్టీలవారూ అనుసరిస్తున్నవే:- ప్రతిపక్షాలు డబ్బు ఖర్చుపెట్టలేదా?, కుల, మత ప్రాంతీయ తత్వాలను ఆశ్రయించలేదా?- అప్పుడప్పుడు అధికారంలోకి వచ్చిన [మన రాష్ట్రంలో కాకపోవచ్చును] కమ్యూనిస్టులూ, మార్క్సిస్టులూ, సోషలిస్టులూ, జనసంఘంవారూ, తమహయాంలో అవినీతికి పాల్పడలేదా?- ఇది అవినీతిని సమర్థించే వాదన కాదు:- నిర్మల మూరులెవరూ లేరని వివరించడమొక్కటే ఉద్దేశం:- పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులకంటె రౌడీతనాన్ని ఎవరు ప్రదర్శించారు?- వెనుకటికీ నేటికీ రాజకీయ పార్టీలకు సంబంధించినంతవరకూ గుణాత్మకమైన వ్యత్యాసమూ లేదు, మార్పులూ లేవు:- నిన్నటి వరకూ యీలాంటి వాతావరణంలోనే శక్తికొలదీ అంతో యింతో గెలుపూ వచ్చిన ప్రతిపక్షాలవారు యీసారి ఎందుకు తుడిచిపెట్టుకుపోయారు?

కాంగ్రెస్ జగన్నాథ రథం యీసారి అరివీరభయంకరంగా సాగిపోవడానికి, యివేవీ కారణాలు కావు:— అసలు కారణాలు యింకెక్కడోఉండి తీరాలి:— నిదానంగా పరిశోధించాలి.

తమిళనాడు అసెంబ్లీకి ప్రతిపక్షకాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికయినట్టు తీర్పు

మద్రాసు, మార్చి 13 (యు.ఎన్.ఐ)

మదురై జిల్లాలోని మెలూర్ ఉత్తర నియోజకవర్గంనుండి తమిళనాడు విధాన సభకు డి. ఎం. కె అభ్యర్థి వీ. మలైచామి ఎన్నిక చెల్లనేరదని, ఆ నియోజకవర్గం నుండి ప్రతిపక్ష కాంగ్రెస్‌అభ్యర్థి ఎం. అండి అంబాళం గెలిచినట్టు మద్రాస్ హైకోర్టు నేడు తీర్పు యిచ్చినది.

127 వోట్ల తేడాతో అండి అంబాళం ఓడిపోగా డి. ఎం. కె. అభ్యర్థి వివిధ అక్రమాలద్వారా ఈ ఎన్నికలలో గెలుచినట్టు కోర్టు తీర్పాడు చేసుకున్నాడు మద్రాస్ హైకోర్టు ఆయన దరఖాస్తును విచారించినది కొన్ని చెల్లనివోట్లు మలైచామికి పడిన సక్రమ ఓట్లుగా జమకట్టినట్టు నిర్ధారితమైనది. ఆ ఓట్లు తీసివేయగా అంబాళంకు 96 ఓట్లు మలైచామికన్నా ఎక్కువ వచ్చాయని తేలినది.

దేవరాజ్ ఉర్స్‌కోసం స్థానం కల్పించడానికి ఒక సభ్యుని సంసిద్ధత

బెంగుళూరు, మార్చి 13 (పి.టి.ఐ)

బెంగుళూరులోని శివాజీనగర్ నియోజకవర్గం నుండి రాష్ట్ర విధాననభకు ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ హమీద్‌ఖాన్, ఎం. పి, సి.సి. అధ్యక్షుడు శ్రీ దేవరాజ్‌ఉర్స్ పోటీ చేయడానికి వీలుగా తనస్థానాన్ని వదలి పెట్టడానికై నిర్ణయించారు.

శ్రీ ఉర్స్ నాయకత్వాన మైసూర్ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అపూర్వ విజయాన్ని సాధించిందని కాంగ్రెస్ లెజిస్లేచరల్‌పార్టీకి నాయకత్వం వహించడానికై ఆయన అన్నివిధాలా అర్హుడని శ్రీ షా నేడొక ప్రకటనలో తెలిపారు

ఎన్నికల ప్రచారానికై తన శక్తినంతా వినియోగించడానికై శ్రీ ఉర్స్ ఈ ఎన్నికలో పోటీ చేయలేదు

తన నిర్ణయాన్ని శ్రీ ఉర్స్ మన్నించగలరన్న ఆశాభావాన్ని షా వ్యక్తంచేసారు

యుగోస్లావ్ బృందం త్వరలో ఢిల్లీ సందర్శన

బెల్గ్రేడ్. మార్చి 13 (పి.టి.ఐ)

యుగోస్లావియా అసెంబ్లీస్పీకర్ నిజాల్లో తోడోరోవిక్ ఆహ్వానత్వాన త్వరలో ఒక పార్లమెంటరీ ప్రతినిధిబృందం మన దేశం సందర్శించనున్నది. ప్రధానమైన సమస్యలపై తోడోరోవిక్ ఢిల్లీలో చర్చలు జరుపుతారు.

ఆయన అసెంబ్లీ స్పీకర్ మాత్రమే అయినప్పటికీ టిటోకు సన్నిహితుడుకాబట్టి యుగోస్లావియా తరఫున అధికారయుతంగానే చర్చలు జరపగలరని భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ అవతరణ, నిక్సన్ చైనా యాత్ర మొదలైన ప్రముఖ అంతర్జాతీయ పరిణామాలు జరిగిన సమయంలో తోడోరోవిక్ భారత సందర్శన ముఖ్యమైనదిగా టాంజుగ్ వార్తాసంస్థ వ్యాఖ్యాత అన్నారు. నిక్సన్ చైనా యాత్ర ప్రభావమేమిటో ఇంకా స్పష్టంకావలసి ఉన్నది.

అభివృద్ధి వాణిజ్య వ్యవహారాల సమితి సభకు సంబంధించి కూడా భారత్-యుగోస్లావియాలు ఆసక్తితో ఉన్నాయి. దానితో పాటు కేంద్ర యూరప్ పరిస్థితి మధ్యధరా ప్రాంత పరిస్థితిగురించికూడా భారత నాయకులతో వారు చర్చలు జరుపుతారు.

పారిస్‌లో చైనా అమెరికా రాయబారుల చర్చలు

పారిస్, మార్చి 13 (ఎ.ఎఫ్.పి)

ఉభయదేశాల మధ్య క్రమబద్ధమైన రీతిలో సంబంధాలు ఏర్పరచుకోవాలని గ్రహించిన నిర్ణయాన్ని చైనా - అమెరికా నేడు అమలు జరపడం ప్రారంభించాయి.

చైనా - అమెరికా రాయబారులు నేడు ఇక్కడ చైనా రాయబార కార్యాలయంలో 60 నిముషాలసేపు సమావేశమయ్యారు.

నేటి ఉదయం అమెరికా రాయబారి ఆర్థర్ వాట్సన్ చైనా రాయబార కార్యాలయానికి వెళ్లినప్పుడు చైనా రాయబారి హువాంగ్ చెంగ్ ఆయనకు స్వాగతం చెప్పారు.

"మేము స్నేహపూర్వకమైన చర్చలు జరిపాము. ఇది మామధ్య అనేకర మావేశాలకు నాంది సూచకమని నేను భావిస్తున్నాను" అని అమెరికా రాయబారి ఈ తరువాత విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

తరువాత సమావేశానికి తేదీ నిర్ణయించారా? అనివిలేకరులు ప్రశ్నించగా "మేము ఆలాంటి విషయాలను పాటించడంలేదు" అని ఆయన అన్నారు.

"ఎవరు కలుసుకోవాలనేది నేను ఆయనకు వదిలేస్తున్నాను" అని వాట్సన్, చెంగ్‌ను చూపుతూ అన్నారు.

తమ సమావేశం "బాగాబాగా" జరిగిందని వాట్సన్ అన్నారు.

నిక్సన్ పర్యటనవల్ల ఉభయదేశాల మధ్య వీర్వదిన సంబంధాలను కొనసాగించే కార్యక్రమంలో ఈసమావేశం ఒక భాగమని ఆయన అన్నారు.

"నేను హువాంగ్‌చెంగ్‌ను చూడవలసి వచ్చినపుడు లేదా ఆయన నన్ను చూడవలసి వచ్చినపుడు మేం మళ్లీ కలుసుకుంటాం" అని ఆయన అన్నారు.

"చైనా-అమెరికా సంయుక్త ప్రకటన ప్రకారం ఉభయదేశాలమధ్య సంబంధాలు కొనసాగించడానికి పారిస్ కేంద్రం కావాలని ఉభయపక్షాలు అంగీకరించాయని" చైనా రాయబారి అన్నారు.

వాలేరు మండలంలో 418 గ్రామాలు అలారం గోలుసు దుర్వినియోగం

కోనాలపట్టణం, మార్చి 13

అగ్నేయ రైల్వేలోని వాల్తేరు మండలంలో గత డిశంబరు మాసంలో మొత్తం 418గ్రామాలు అలారంగొలుసును దుర్వినియోగం జరిగింది. 8 కేసులే హుతమే దు దగులు పట్టుబడ్డారు. ఈ విధమయిన అలారం గొలుసు దురుపయోగంవల్ల మొత్తం 55 గంటలకుపైగా రైళ్ళు రాకపోకలకు అంతరాయం కలిగింది.

వాల్తేరు మండలంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భాగాలున్నాయి. అలారం గొలుసు దురుపయోగం ఒరిస్సా భాగంలోనే అత్యధికం. ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్ భాగాలలో వరుసగా 53, 45, 320 మార్లు ఈదుర్వినియోగం జరిగింది.

ఎక్సైజ్, ఆదాయం పన్ను రాబడులనుండి రాష్ట్రాలకుమరి 300కోట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 13

ఆదాయంపన్ను, ఎక్సైజ్ సుంకాలలో అదనపు వాటాగా రాష్ట్రాలకు మారు వందల కోట్ల రూపాయలు ఇస్తారని తెలుస్తున్నది.

ఆదాయంపన్ను రూపంలో 860 కోట్ల రూపాయలను, ఎక్సైజ్ సుంకాలరూపంలో 1800 కోట్ల రూపాయలను కేంద్రం వసూలు చేయగలిగిందని, ఇంత పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించిన గనుక రాష్ట్రాలకు అదనపు వాటాలు ఇస్తారని తెలుస్తున్నది

ఇతర ప్రత్యక్ష పన్నుల వసూలుకూడా సంతృప్తి కరంగానే ఉన్నది.

కోరపుట్ నుండి లోక్ సభకు తిరిగి కాంగ్రెస్ గెలుపు

భువనేశ్వర్, మార్చి 13 (పి.టి.ఐ)

ఒరిస్సాలోని కోరపుట్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్‌పార్టీ తిరిగి విజయం పొందినది. ఈ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గిరిధారీ గోమాంగో తన సమీప ప్రత్యర్థి స్వతంత్రపార్టీ అభ్యర్థి అయిన దిలీప్ మాలన్నపై 25827 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

గత సంవత్సరం జరిగిన అర్థాంతర ఎన్నికలలో విధాననభకుకూడా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి జాగీరతి గోమాంగోపార్టీ ఆదేశాన్ని మన్నించి లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసినందున ఈ ఉపఎన్నిక జరిగినది.

పోటింగ్ వయస్సు

(4వ పేజీ తరువాయి)

రాజకీయాలు పెరుగుతాయని విద్యార్థుల చరుపు దెబ్బతింటున్నదని. విస్తృతమైన స్థాయిలో ఎన్నికల నిర్వాహణ ఏర్పాటు చేయవలసి రావడంవల్ల ప్రభుత్వంపై ఎన్నికల నిర్వాహణ భారం పెరుగుతుందని వీరు అభిప్రాయ పడినారు.

ఈ కమిటీలోని ఇతర సభ్యులుఓటింగ్ వయస్సుకు 18 సంవత్సరాలకు తగ్గించడంవల్ల ప్రజాస్వామిక కార్యకలాపాలలో పాల్గొంటున్నామనే భావం యువతరంలో పెరుగుతుందని 13 సంవత్సరాల వయస్సు వచ్చిన వారిని అన్ని విషయాలలో పెద్దవారుగా భావించాలని కోరారు

ఈ ఇరువర్గాల అభిప్రాయాన్ని కూలంకషంగా పరిశీలించిన మీదట ఓటు వేసే హక్కునకు 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారికి ఇవ్వవచ్చని ఈ కమిటీ నిర్ణయించినది.

ఎన్నికల ప్రచార వ్యయాన్ని ప్రస్తుతం కన్నా హెచ్చుకుండా ఉండేదానికే ఈ కమిటీ అనుకూలాన్ని వ్యక్తంచేసినది

ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వ స్థాయికి పరిమితం చేయడం గురించి ఈ కమిటీ సభ్యులైన త్రిలోక్‌సింగ్, అటల్‌బిహారీ వాజపేయి, ఎల్.కె. అద్వాని కిన్నాక్షి హెయాన్ని వ్యక్తంచేసారు.

ఎన్నికలప్రచారం వ్యయంపై ప్రస్తుతం కల పరిమితిని ఎక్కువగా ఉల్లంఘించడమే జరుగుతున్నదని ఎన్నికల వ్యయానికి పెట్టిన పరిమితులను ఆచరణలో పెట్టడం సాధ్యంకాదని ఎక్కువమంది చెబుతుండడం రావడం అనివార్యమని త్రిలోక్‌సింగ్ అభిప్రాయపడినారు.

ఎన్నికల వ్యయానికై ప్రస్తుతం కల గరిష్ఠ పరిమితి కేవలం జూటకమని ఎన్నికల వ్యయాన్నిగురించి ప్రతి ఒక్కరూ అందరికీ దొంగలక్కలేనని ఈ గరిష్ఠ పరిమితిని బహిరంగా అమలు పరచగలిగితేనే ఉంచాలని లేకుంటే రద్దుచేయడం తగునని అటల్‌బిహారీ వాజపేయి అభిప్రాయపడినారు.

ఎన్నికల వ్యయంపై గరిష్ఠ పరిమితి ఉండాలని తీర్మానించినది అదేవిధంగా నియోజకవర్గం ప్రాతిపదికనాలా తదితర అంశాలను బట్టి నిర్ణయించడం తగునని కమిటీ అభిప్రాయపడినది.

రాజకీయపక్షాలు జరిపే ఎన్నికల ప్రచార వ్యయాన్నికూడా అందచేయాలని కోరాలని ఎన్నికలకమిషన్ చేసిన సూచనను ఈ కమిటీ ఆమోదించలేదు.

డబ్బుఖర్చుచేసి రాజకీయాలపై అక్రమ ప్రభావాన్ని చేయడాన్ని నిరోధించడానికి మాత్రమే ఎన్నికల వ్యయంపై పరిమితులను ప్రవేశపెట్టారని అభిప్రాయపడినారు పరిమితిని విధించకపోతే సాధారణ ఆర్థికస్థితికలవారు ఎన్నికలలో పోటీచేసి గెలవడం కష్టసాధ్యం కాగలదని ఈకమిటీ అభిప్రాయపడుతున్నది.

సోమనాథ్‌చటర్జీ అధికారంలో ఉండే పార్టీ తన ఎన్నికల అవసరాలకొరకు ప్రభుత్వవ్యవస్థను వినియోగించుకొనే అవకాశాన్ని కలిగిఉంటుందని అభిప్రాయ పడినారు.

'ప్రధాని ఇందిర విజయాల వల్ల విమర్శకుల చిత్తు'

లండన్ పత్రిక టెలిగ్రాఫ్ వ్యాఖ్య

లండన్, మార్చి 13 (రాయిటర్)

విజయాలు సాధించి "తనవి విమర్శలు చేసినవారిని" ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిభావంతంగా "చిత్తు" చేసారని టెలిగ్రాఫ్ పత్రిక వ్యాఖ్యానించినది.

"బంగ్లాదేశ్ నుండి సేనల ఉపసంహరణ కార్యక్రమాన్ని పూర్తిచేయడం, విధాన సభ ఎన్నికలలో అఖండ విజయం సాధించడం ద్వారా కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణిని మార్చివేయడం" మనే రెండు విజయాలు ప్రధాని సాధించారని మిత్రవార పత్రికైన టెలిగ్రాఫ్ వ్రాసినది

కోటిమంది శరణార్థుల రాకడానికి దారితీసిన బంగ్లాదేశ్ పరిస్థితి అమి చక్రతో శీఘ్రగతిలో సానుకూలంగా పరిణమించినది.

శాంతిని కలలు కూడా భారతీయులు నెలకొనకముందే భారత ప్రభుత్వం తన సేనలను ఉపసంహరించుకున్నట్టు కనిపిస్తున్నదని ఆ పత్రిక వ్రాసినది.

మార్క్సిస్టుల అలరి

(1వ పేజీ తరువాయి)

నాంబారి అని కూడా పాలు నినాదాలు చేశారు.

రాష్ట్రపతి శ్రీ గిరి సభాభవనంలో ప్రవేశించి తమ సీటులో ఆసీనులు కాగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. కె. గోపాలన్ లేచి "మహాశయా! ఈ దేశంలో పార్లమెంటరీ వ్యవస్థాయ్యం మృతిచెందిన దన్న దుర్వార్తను మీకు తెలియ జేయడానికి విచారిస్తున్నాను"

కాంగ్రెస్ సభ్యులు చేసిన నిరసనను ధిక్కరించి బిగ్గరగా మాట్లాడుతూ"దేశంలో స్వేచ్ఛాయుతమైన న్యాయమైన రీతిలో ఎన్నికలు జరగలేదు" అని అన్నారు ప్రజాస్వామ్యం మృతి చెందినదని. దానిని నమాధి చేయ ధమే తరువాయి అని ఆయన అన్నారు పశ్చిమ బెంగాల్‌లోను మరి కొన్ని ఇతర చోట్ల వోటర్లను స్వేచ్ఛాయుతంగా వోటు చేసేందుకు అనుమతించలేదని ఆయన పేర్కొన్నారు ప్రజలను పీడులలో నేకాల్చి లంపారని ఆయన ఆరోపించారు.

అయితే రాష్ట్రపతి శ్రీ గిరి శ్రీ గోపాలన్ విమర్శను విన్పించుకోకుండా తన ప్రసంగాన్ని చదవడం ప్రారంభించారు.

రాష్ట్రపతి ప్రసంగం ఆయనకు, మార్క్సిస్టు, ఫార్వర్డు బ్లాకు సభ్యులకు మధ్య వాగ్యుద్ధంగా పరిణమించినదని పరిశీలకులు వ్యాఖ్యానించారు. అయితే రెండు ప్రతిపక్షాల సభ్యుల నినాదాలను పట్టించుకోకుండా తన ప్రసంగాన్ని నిరాటంకంగా కొనసాగించడంతో అందులో శ్రీ గిరిదే విజయమని వారు వ్యాఖ్యానించారు.

అయితే శ్రీ గిరి శ్రమపడుతూ ఎంతో జాగ్రగా చదివినప్పటికీ అది స్పష్టంగా విన్పించలేదు.

కాంగ్రెస్ సభ్యులు ఆయన ప్రసంగిస్తున్నప్పుడు అనేక సందర్భాలలో హర్షధ్వానాలు చేసారు.

పశ్చిమ బెంగాల్‌నుండి వీరు. ఆంధ్ర, జమ్మూ కాశ్మీర్ మున్నగు రాష్ట్రాలలో కూడా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజలను చెదరించినదని. అన్యాయపూరిత కార్యకలాపాలకు దిగినదని మార్క్సిస్టు ఫార్వర్డు బాకు సభ్యులు తరువాత ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య పద్ధతులకు ఏర్పడిన ఈ పరాజయాన్ని మేం సహించాలం" అని వారు అన్నారు

జనవాక్యం

హుజూరాబాద్‌లో నీటి కొరత

ఆర్యా,

కరీంనగర్ జిల్లా, తాలూకా కేంద్రమైన హుజూరాబాద్‌లో దాదాపు 5, 6 సంవత్సరములనుండి మంచినీటి కొరత ప్రజలు చాలా బాధపడు తున్నారు. బస్టాండ్ ప్రాంతంలో ఎక్కడ చూచినను బావులలో నీరులేదు. దాదాపు అన్నిబావులలోను రాతి సందులందైన పొరలు వున్నందున తప్పుటకు వీలు లేకున్నది. దాదాపు నెలరోజుల నుండి చాలా దూరములోగల బావులకు పోయి నీరుతెచ్చుకొంటున్నారు. వేసవి కాలము ఇప్పుడే మొదలు అయినది. ఈ రోజులలోనే ఈబావులకు ముందు పరిస్థితి ఎలావుంటుందో తెల్పనవసరములేదు.

హుజూరాబాద్‌కు సమీపముగల"కోటుల కర్మ" గ్రామము వాగునీటిని కుళాయిల ద్వారా సరఫరా చేయడానికి సంవత్సరము క్రితము పరిశం రూపొందించారు కాని, ఇప్పటివరకు ఏలాంటికార్యక్రమం మొదలు కాలేదు. తక్షణం నీటి సరఫరా పరిస్థితి మెరుగు చేయాలని అధికారులకు విజ్ఞప్తి.

పెండెం లక్ష్మణరావు

హుజూరాబాద్.

చింతపల్లిలో ఆస్పత్రి అవశ్యకత

ఆర్యా,

నల్గొండ జిల్లా, దేవరకొండ తాలూకా చింతపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రిలేక ప్రజలుఇబ్బంది పడుతున్నారు. ఈగ్రామం పరిసర గ్రామాలకు కూడలి మాత్రమే కాక సమితి ప్రధాన కేంద్రం. దాదాపు ఏడువేలు జనాభా ఉన్నా వైద్య వసతి లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రయివేటు వైద్యులు, నాటువైద్యం చేస్తున్నప్పటికి ధన వ్యయంతప్ప బాధలు నయంకావడంలేదు

చింతపల్లి గ్రామ ప్రజలలో అధికభాగం బీద ప్రజానీకమైనందున వారికి ఉచితవైద్య సౌకర్యం చేయుటకై గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

హాల్యాయి లలితాముత్యాలరావు

కె. జగన్‌మోహన్

చింతపల్లి.

బోధన్ ప్రయాణీకుల ఇబ్బంది

ఆర్యా,

నిజామాబాద్ నుండి బోధన్ మార్గంలో లోగడ నడుపుతున్న బస్సులను రద్దు చేయడంవల్ల రాత్రి 10-30 గంటలకు బోధన్ వెళ్ళడానికై అటాంటా ఎర్పాటైనలో నిజామాబాద్ వచ్చే ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. బస్సులను రద్దు చేసిన విషయ మెంటో నడుస్తుర్యాయి కాని బోధన్ మార్గంలో నిజామాబాద్‌కు 5 మైళ్ళ దూరాన ఉన్న జానకంపేట వెళ్ళాలన్న బోధన్ వరకు ఉన్న బస్టాండ్‌కు ఆటోలు నడిపేవారు వసూలు చేస్తున్నారు. జానకంపేట వరకు వెళ్ళే నిజామాబాద్ బస్సులను 6-15 గంటల వరకే నడుపుతున్నారు. ఈ బస్సులను కనీసం రాత్రి 9 గంటల వరకైనా నడిపినప్పుడే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది.

ప్రయాణీకుల సౌకర్యాన్ని గుర్తించి బోధన్ మార్గంలో తిరిగి మామూలుగా బస్సులతోపాటు లోకల్ బస్సులను రాత్రి 9 గంటల వరకు నడిపే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము.

తాళ్ళ లక్ష్మీనారాయణ,
ఎడమల నర్సింహులు,
జి. విశ్వనాథం

జానకంపేట.

షాద్‌నగర్‌లో నీటి కొరత

ఆర్యా,

మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ పట్టణములో ప్రతిసంవత్సరమువలె ఈసంవత్సరముకూడా నీటి కొరత అతిశయంగా ఉన్నది. ఇక్కడి ప్రజలు నీటికొరకు బాధా ఇబ్బందులు పడుచున్నారు. ఒక్కకుండ మంచినీళ్ళకోసం గంటలతరబడి మంచినీళ్ళబావివద్ద క్యూలో నిలబడవలసివస్తున్నది. నీటికోసం బావి దగ్గర రోజూ కొట్లాటలు జరుగుతూనే యున్నవి. మంచినీటి కుళాయిల కొరకు 7 లక్షలు మంజూరు అయినవి కాని ఆ పథకము ఇంకా అమలు జరుపలేదు.

ఇకనైనా ప్రభుత్వ అధికారులు షాద్‌నగర్ పట్టణవాసులు మంచినీటికోసంపడుతున్న ఇబ్బందులగ్రహించి, షాద్‌నగర్‌కు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

మహేష్‌కుమార్
సురేష్‌కుమార్

గాంధీనగర్ కాలనీ,
షాద్‌నగర్

రాష్ట్రపతి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

మిక స్వాతంత్ర

తుంబా రాకెట్ కేంద్రం అభివృద్ధికి భంగం రాకుండా చర్యలు

కేరళ అసెంబ్లీలో ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ హామీ

త్రివేండ్రం, మార్చి 13 (యు ఎన్ ఐ)

తుంబారాకెట్ కేంద్రం అభివృద్ధిచెందేటు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా ప్రయత్నించకలదని కేరళ విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడు హామీ యిచ్చారు.

కోదసీ పరిశోధనా కేంద్రం తాలూకు ముఖ్యమైన విభాగాలను తుంబానుండి తరలించరాదని కేంద్రంపై రాష్ట్రప్రభుత్వం ఒత్తిడి చేయకలదని మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సి. బి. వారియర్ పరిశీలనకు సావధానతీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం వాకబుచేసి తెలుసుకున్న సమాచారాన్ని బట్టి, తుంబా కేంద్రం మంచి ముఖ్యమైన ఏ విభాగాలను తరలించే యోచనలేనట్లు తలుస్తున్నదని శ్రీ మీనన్ చెప్పారు. ప్రస్తుతం తుంబాలోఉన్న రాకెట్ తయారీవిభాగాన్ని, ప్రత్యేకరకపు ఇంధనం విభాగాన్ని యింకా అభివృద్ధి పరచారని కూడా కోదసీ పరిశోధనా సంస్థ ప్రధానాధికారి ప్రొఫెసర్ ఎం జి కె మీనన్ చెప్పారని ముఖ్యమంత్రి తెలియచేశారు.

తుంబా స్థావరం వరిసరాలలో భౌగోళిక పరిస్థితులు, జనసాంద్రత, మత్స్య పరిశ్రమ వంటి కొన్ని కారణాల దృష్ట్యా కోదసీ పరిశోధనా సంస్థ శ్రీ హరికోటలో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నెలకొల్పవలసి వచ్చిందనీ, అందువల్ల తుంబా కేంద్రానికి ఏ విధమైన భంగం తలగదని ప్రొఫెసర్ మీనన్ చెప్పారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రెండు రాష్ట్రాలలో గుర్తింపునకైనా నోచుకోని ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్.ఐ)

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల కొత్త అసెంబ్లీలో ప్రతిపక్షంగా గుర్తించడానికి కావలసిన సంఖ్యాబలం ఏ ప్రతిపక్షానికీ లేకుండా పోయింది. మొత్తం స్థానాలలో ఐదవవంతుకు తగ్గకుండా సంఖ్యాబలం ఉంటే ప్రతిపక్ష ప్రతిపత్తి లభిస్తుంది.

మహారాష్ట్రలో కాంగ్రెస్ కు 222 స్థానాలు వచ్చాయి. ప్రతిపక్షాన్నంతటికీ ఎక్కువసీట్లు సంపాదించుకున్న పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి పదుస్థానాలు వచ్చాయి. ఆ తర్వాత చెప్పుకోవలసినది జనసంఘం జనతామోర్చాకి ఐదుసీట్లు లభించాయి. ఇండిపెండెంట్లు మట్టుకు 20మంది ఉన్నారు. కనీసం 27మంది ఉంటే ప్రతిపక్షంగా గుర్తింపు లభిస్తుంది.

గుజరాత్‌లో కాంగ్రెస్ విచ్ఛిన్నం తర్వాత రెండుసంవత్సరాలపాటు అధికారంలో కొనసాగిన పాత కాంగ్రెస్‌కు ఈ సారి ప్రతిపక్షంగా వరిగణన పొందడానికి సైతం కావలసినన్ని స్థానాలు రాలేదు. ప్రతిపక్షం గుర్తింపుకోసం 1 స్థానాలు అవసరంకాగా ఇప్పుడు పాత కాంగ్రెస్‌కు 16మాత్రమే లభించాయి.

మైసూరు రాష్ట్రంలో మట్టుకు పాత కాంగ్రెస్‌కు ప్రతిపక్షంగా ఉండటానికి చాలినంత సంఖ్యాబలం ఇప్పటికే సమకూరింది.

తిప్పరి రామకృష్ణయ్య మృతిపట్ల సంతాపం

కరీంనగర్, మార్చి 13

ఆయుర్వేద వైద్యుడు, రచయిత, కరీంనగర్ హిందీ ప్రేమీ మండలి ఉపాధ్యక్షుడు అయిన డాక్టర్ తిప్పరి రామకృష్ణయ్య మృతిపట్ల మండలి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరామారావు ప్రగాఢసంతాపం ప్రకటించారు.

డాక్టర్ రామకృష్ణయ్య హృద్రోగం వల్ల యీ నెల 7వ తేదీ ఆకస్మికంగా మరణించారు. హిందీ భాషా వ్యాప్తికి ఆయన చేసిన కృషి ఆనల్పమనీ రాష్ట్ర ఆయుర్వేది వైద్య మండలి జిల్లా శాఖ కార్యదర్శి పదవి నిర్వహించారనీ శ్రీ వెంకటరామారావు సంతాప ప్రకటనలో చెప్పారు.

రాంపురం యువజన సంఘం

రాంపురం, మార్చి 13

నిజామాబాద్ తాలూకా రాంపురం గ్రామంలో సర్పంచ్ శ్రీ ఎన్. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఇటీవల యువజన సంఘం ఎన్నికలు నిర్వహించి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: ఎన్ వెంకటరాంరెడ్డి. ఉపాధ్యక్షుడు: ఎన్. రఘుపతిరెడ్డి. వదాన కార్యదర్శి: వి. గంగాధర్‌గౌడ్, సహాయ కార్యదర్శి: సుదర్శన్‌గౌడ్, అర్థసెక్రటరీ: వి.నరేందర్‌గౌడ్, కోశాధికారి: మహమ్మద్‌జమాల్.

సలహాదారుడు: సర్పంచ్ శ్రీ ఎన్ రామకృష్ణారెడ్డి.

చవాన్ 59వ జన్మదినం

బొంబాయి మార్చి 18 (యు.ఎన్.ఐ)

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు తమ 59వ జన్మదినం జరుపుకున్నారు.

మహారాష్ట్ర పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్, వివిధవర్గాలకు చెందిన ప్రముఖులు శ్రీ చవాన్‌ను కలుసుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్రక్కు ప్రమాదంలో 15 మంది మృతి: 70 మందికి గాయాలు

నూరత్, మార్చి 18 (యు.ఎన్.ఐ.)

నూరత్ జిల్లాలోని వ్యారా సమీపంలో గల టిచ్చక్‌పూరా గ్రామంవద్ద ఒక ట్రక్కు ప్రమాదానికి గురైన ఫలితంగా 15 మంది మృతిచెందారు. 70 మందికి గాయాలు తగిలాయి. వీరిలో 46 మంది పరిస్థితి తీవ్రంగా ఉన్నది.

స్వాధీనంతో అమ్మకం

కీలక ప్రదేశంలో సుమారు 550 చ.గజముల విస్తీర్ణంలో వున్నటి గొప్ప సింగిల్ అండ్‌డబుల్ అంతస్తులభవంగ్లా. అధునాతనమైన అన్ని సౌకర్యాలతో వెంటనే 1200/- కిరాయవచ్చుచున్నది. దీనిని 2 భాగాలుగా గాని లేదా లాడగా గాని అమ్మబడును

ఎస్టేట్ (సేల్) కార్పొరేషన్
మ్యాప్యారడైజ్ లాడ్జి లోపల,
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్
ఫోన్: 51891

(Khan & Sons)

ఇరాన్‌లో తొమ్మిది మంది గెరిలాలకు మరణ దండన అమలు

టెహరాన్ మార్చి 12 (రాయిటర్)

ఇరాన్ సైనిక న్యాయస్థానం వరణ దండన విధించిన తొమ్మిదిమంది గెరిలాలను నేడు సైనికి సిబ్బందివారు కాల్చి చంపారు.

హత్యలు, విధ్వంసచర్యలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు అక్రమంగా ఆయుధాలను కలిగిఉండటం కమ్యూనిస్టులతో చేతులు కలపడం, సాయుధదోపిడీలకు దిగడం మొదలయిన పనులను చేసినట్లు ఈగెరిల్లాలపై ఆరోపణలను చేశారు

భార్యల విజయం

కిషోర్, మార్చి 18 (పి టి ఐ)

తమ భర్తల స్థానంలో రాజస్థాన్ విధానసభకు ఎన్నికకావడానికి కాంగ్రెస్ టికెట్లుఇచ్చిన ఇద్దరుమాజీమంత్రుల సతీమణులు ఈ ఎన్నికలలో గెలిచారు.

రాజస్థాన్ విధాన సభకు గెలిచిన ఈ ఇద్దరు శ్రీమతి సమందర్ కన్వర్ శ్రీమతి భగవతీదేవి వీరు మాజీ ఉపమంత్రులు మాధవసింగ్, జైరాజ్‌ల సతీమణులు

ఆగాఖాన్ పాక్ సందర్శన

న్యూఢిల్లీ మార్చి 18 (యు. ఎన్. ఐ)

ఆగాఖాన్ ప్రిన్స్‌కరీమ్ నిన్న రావల్పిండిలో భుట్టోతో సమావేశమైనట్టు పాకిస్తాన్ రేడియో తెలిపినది.

భుట్టో ఆహ్వానంపై ఆయన పాకిస్తాన్ దర్శిస్తున్నారు.

సభ్యుల మృతికి లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ మార్చి 18 (యు ఎన్ ఐ)

లోక్‌సభ శీతాకాల సమావేశాల సమయంలో మృతిచెందిన ఎనిమిదిమంది మాజీ సభ్యులు ఇద్దరు ప్రస్తుత సభ్యుల మృతికి లోక్‌సభలో నేడుసంతాపం వ్యక్తం చేసారు.

వారి తమ తమ పరిధిలో పేదలకు మేలు చేసారని వారుగొప్ప లోటు దేశానికి కొట వచ్చిందని కనిపిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు

ప్రధాని అభిప్రాయాలతో ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు ఎస్ ఎం బెనర్జీ: కె. మనోహరన్, జగన్నాథరావు జోషి, పీలూ మోడి, కిరణ్ ఎం. గాడ్‌ఫే పరిపరివిధంగా

పరలోకవాసివారి ఆత్మశాంతికై సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు

లోక్‌సభ తుదిశ్వాసవారి మృతికి సంతాపం వ్యక్తం చేసినది.

అస్సోరీఖాన్ దుర్గాదాస్ భాటియా, బి కె. గైక్వాడ్ స్వామి రామానందతీర్థ ఎస్. ఎస్. రామోల్, ఎస్ సి చటర్జీ, వి.ఎస్ సర్వాటే, జి ఎ లోలంయా పాచ్ గద్ద నంజప్ప, శ్రీమతి సుషమాసేన్

17న సిండికేట్ బ్యాంక్ సిబ్బంది సంఘం వార్షికోత్సవం

హైదరాబాద్, మార్చి 18 (ఎ ఎన్ ఎన్)

సిండికేట్ బ్యాంక్ సిబ్బంది సంఘం 12వ వార్షికోత్సవం ఈనెల 17న ఇక్కడ జరుగుతుంది.

అఖిలభారత బ్యాంక్ సిబ్బంది సంఘాధ్యక్షుడు శ్రీ డి వి పద్దా ఉత్సవాన్ని ప్రారంభిస్తారు

సిండికేట్ బ్యాంక్ సిబ్బంది సంఘాధ్యక్షుడు శ్రీ కె కె మందర్ అధ్యక్షత వహిస్తారు.

నగరంలో నీటి పక్కువాడలలో నీటికొరతవల్ల ఇక్కట్లు

హైదరాబాద్, మార్చి 18

పట్టణగరాలలోని అనేక ప్రాంతాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది సంజీవరెడ్డి నగర్, అమీర్‌పేట్, నార్‌లాలాగుడా, మెట్టుగుడా, మలక్‌పేట్, సుల్తాన్‌బజార్, ప్రాంతాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నది మలక్‌పేట మున్సిపల్ కాలనీలోను, సుల్తాన్‌బజారులోని కొన్ని ప్రాంతాలలోను ఉదయం 7-30గంటలకే కొళాయిలలో నీరు రావటం నిలిచిపోతున్నది. లాలాగూడా, మెట్టుగుడా, తూర్పుకిరాణాబాద్ ప్రాంతాలలో వేలాది మంది ఇబ్బందిపడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు లారీల ద్వారా నీరు సరఫరా జరుగుతున్నట్టు తెలుస్తున్నది. సంజీవరెడ్డినగర్‌లో రోజుకు 2గంటలకు మించి నీరు రావటంలేదు.

ఇజ్రాయిల్‌కు జలాంతర్గాములు అమ్మితే ఉద్రిక్తత

బ్రిటన్‌కు ఈజిప్ట్ హెచ్చరిక

కైరో, మార్చి 13 (ఎ పి)

ఇజ్రాయిల్‌కు జలాంతర్గాములనుఅమ్మితే పశ్చిమ సియాలో ఉద్రిక్తత ఇంకా పెరుగుతుందని బ్రిటన్‌ను ఈజిప్ట్ నిన్న హెచ్చరించినది

ఈజిప్ట్‌లోకల సంబంధాలపై అరబ్ ప్రజల వైఖరిపైనవడే ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని జలాంతర్గాముల సరఫరా విషయాన్ని బ్రిటన్ తిరిగి పరిశీలించగలదని ఈజిప్ట్ ఉపమంత్రి ఆశాభావం ప్రకటించారు

చెప్పులువేసి పాండవుల బొమ్మల ఊరేగింపు

తిరుచిరాపల్లిలో ద్రవిడకజగం చర్య

తిరుచిరాపల్లి, మార్చి 13 (యు ఎన్ ఐ)

పాండవుల బొమ్మలకు చెప్పులు కొట్టి ద్రవిడకజగం వారు నిన్న ఇక్కడ ఊరేగింపు జరిపారు.

తమిళనాడు నుండి బ్రాహ్మణులు వెళ్ళిపోవాలని చేయిమందికల ఆ ప్రదర్శకులు నినాదాలు చేసారు.

మూఢనమ్మకాల నిర్మూలనకు ద్రవిడకజగం జరుపుతున్న సభలలో భాగంగా ఆ ఊరేగింపు జరిగింది

ఒక ఎద్దుబండిలో కూర్చొని ఇ. వి రామస్వామి నాయకర్ ఆ ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

ఎల్. ఎన్. మిశ్రా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 13 (యు.ఎన్.ఐ)

బీహార్‌లోని దర్భాంగా పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో గెలుపొందిన విదేశ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు ప్రమాణ స్వీకారం చేసారు.

శ్రీ మిశ్రా ఇంతకు పూర్వం రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు.

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఇదివరకు ఎన్నడూ లేనన్ని స్థానాలు

హైదరాబాద్ మార్చి 13 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని 287 సీట్లలోను కాంగ్రెస్ పార్టీ మొత్తం 219 సీట్లను గెల్చుకుంది.

కాంగ్రెస్‌పార్టీకి అసెంబ్లీఎన్నికల్లో ఇన్ని సీట్లులభించడం ఇదే మొదటిసారి ఇండిపెండెంట్లతో సహా ప్రతిపక్షాలన్నింటికీ కలిపి కాంగ్రెస్ సభ్యులంకంటే మూడింట ఒక వంతు స్థానాలుకూడా లభించలేదు

కాంగ్రెస్‌కు ఇండిపెండెంట్లు ప్రధాన ప్రతిపక్షమవుతారు వీరిసంఖ్య 42ఉన్నది అయితే వీరిలో సమారు సగం మంది తిరుగుబాటు కాంగ్రెస్ వాదులేనని చెబుతున్నారు జనసంఘ్, ప్రతిపక్ష కాంగ్రెస్, సోషలిస్టుపార్టీ, ముస్లింలీగ్ పార్టీలకు అసెంబ్లీలో ఒక్క స్థానం కూడా లభించలేదు మితవాద కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టుపార్టీ స్వతంత్ర పార్టీలకు నామమాత్రమైన ప్రాతినిధ్యం లభించింది

మితవాద కమ్యూనిస్టుపార్టీకి ఏడుసీట్లు, స్వతంత్రపార్టీకి 2 సీట్లు, మార్క్సిస్టుపార్టీకి ఒక సీటు లభించాయి సంపూర్ణతెలంగాణా ప్రజానీకానికి రెండు స్థానాలు లభించాయి.

విద్యార్థి సంఘాలకు పరోక్ష పద్ధతి ఎన్నికలు

వైస్ ఛాన్సలర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 18

శ్రీమతి సత్యవత్మ్మ స్మారక కళాశాల విద్యార్థి సంఘానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. యువకుడు, శ్రీ వి. వి. రంగారావు సెక్యులర్, ప్రజాస్వామ్య వాతావరణంలో విద్యాభివృద్ధికి చేసున్న సేవలను, ఆయన సేవానిరతిని ప్రశంసించారు. విద్యార్థిసంఘాలకు పరోక్ష ఎన్నికల పద్ధతివల్ల ఎన్నికలలో మామూలుగా సాగే అవినీతి పద్ధతులు నివారించగలవని శ్రీనరోత్తమరెడ్డిఅన్నారు. ఈ కళాశాల విద్యార్థులు దేశంలోని గొప్పవారిని ఆదర్శంగా పెట్టుకొని, కళాశాలకు మంచిపేరు తీసుకురాగలరని వైస్ ఛాన్సలర్ ఆదేశించారు

రంగారావు తల్లి స్వర్గీయ శ్రీమతి సత్యవత్మ్మ నరసింహారావు చితవటాన్ని, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రామమూర్తి ఆవిష్కరించారు.

విద్యార్థులు తమ విద్యపట్ల ఆసక్తి కనబరుస్తూ, తమ జీవితానికి అవరోధంకలిగించే గొడవల్లోకి దిగరాదని శ్రీ రామమూర్తి సలహా యిచ్చారు.

కళాశాల వ్యవస్థాపకుడు శ్రీ రంగారావు మాట్లాడుతూ యీ కళాశాల పుట్టుపూర్వోత్తరాలను వివరించి, కొత్త భవన నిర్మాణం జరిగే వరకు ఆ కాలేజి భవనంలో కొంతకాలం నడిచేందుకు అనుమతించాలని వైస్ ఛాన్సలర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రొఫెసర్లు, విద్యార్థుల సహకారంతో ఈ విద్యాసంస్థ ఆదర్శప్రాయంగావుండేటట్టు చేయగలనని ప్రిన్సిపాల్ శ్రీ ఎం ఎ రావు హామీఇచ్చారు.

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీనరేందర్ నివేదిక చదివారు వైస్ ఛాన్సలర్‌కు, విద్యాశాఖ కార్యదర్శికి కుమారి పద్మావతి సన్మానపత్రాలు సమర్పించారు.

విద్యార్థి సంఘం ఏర్పాటుచేసినసాంస్కృతిక కార్యక్రమంతో సభ ముగిసింది

శ్రీనగర్‌లో ఇద్దరు అవామీ కమిటీ సభ్యులకు కత్తిపోట్లు

శ్రీనగర్, మార్చి 18 (యు.ఎన్ ఐ)

శ్రీనగర్‌లోని బాజ్‌పురా ప్రాంతంలో నేటి మధ్యాహ్నం అవామీయాక్షన్ కమిటీ అనుయాయిల నిద్దరిని ఎవరో ఒక వ్యక్తి కత్తితో పొడిచారు.

వారిని ఆసుపత్రిలో చేర్చారు. ఆ ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

అవామీ యాక్షన్ కమిటి బలపరచిన జమాయితే ఇస్లామి అభ్యర్థి సైఫుద్దీన్ కారి నిర్బంధంలో ఉండికూడా బాన్సార్ నియోజక వరంనుండి గెలిచిన సందర్భంగా ఊరేగింపు జరవగా ఆ సంఘటనజరిగినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసినది.

రష్యాలో భూగర్భ అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్ మార్చి 12 (ఎ పి)

సోవియట్ యూనియన్ యీ సంవత్సరంలో రెండవదఫా భూగర్భంలో అణ్వస్త్ర పరీక్ష జరపినట్టు సూచనలు కనిపించాయిని అమెరికా అణుశక్తి వ్యవహారాల కమిషన్ మొన్న ప్రకటించినది

P. U. C.
OSMANIA MATRIC
Classes for the above two exams to be held in Oct '72 have just commenced and are running in full swing. Join with confidence
People's Tutorial College
Gunfoundry Road, Hyderabad

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
13 3 72

తెల్లజొన్నలు	85-00	95-00
చవ	84-00	85-00
పచ్చ	80-00	81-00
వనుపు	140-00	182-00
కందులు	105-00	110-00
ఎర్రకందులుచిన్నవి	95-00	100-00
పెసలు	150-00	160-00
మినుములు	170-00	180-00
శనగలు	100-00	108-00
ఉలవలు	60-00	71-00
వెలము	105-00	165-00
బెల్లము	60-00	70-00
తెదలు	82-00	84-00
మక్కజొన్నలు	80-00	81-00
మిర్చి	190-00	300-00
చింతపండు	100-00	175-00
ఎర్రగడ్డ	70-00	100-00
ఉల్లిగడ్డ	26-00	31-00
గోధుమలు	95-00	110-00
తునుములు	92-00	93-00
నువ్వులు	260-00	280-00
[illegible]	[illegible]	[illegible]
	190-00	192-00
ఆముదాలు	122-00	123-00
పెద్ద కందివప్పు	168-00	172-00
చిన్న కందివప్పు	148-00	165-00
మినప వప్పు	255-00	258-00
పెసర వప్పు	210-00	215-00
శనగ వప్పు	130-00	132-00
నిరిశనగ వప్పు	210-00	220-00
దనియాలు	130-00	160-00
బఠాణికాయ	120-00	130-00
కొత్తి సొంబలు	130-00	126-00
పాత సొంబలు	165-00	185-00

తెలుగు సందేశాలతోను కవిప్రముఖుల కవితలతోను
ఉగాది గ్రీటింగ్ కార్డులు

©Copyright

మీ హితులకు ఉగాది శుభాకాంక్షలు పంపారా? ఇంకా మీరు పంపి వుండకపోతే త్వరపడండి మరి. మా డీలర్లవద్ద కొద్దిగా మాత్రమే కార్డులు వున్నాయి.

Script Arts
8 State Bank Street, Post Box No.2248
Mount Road, MADRAS 2 Phone: 85103

forget hot summer with bajaj room coolers



It's the new, convenient and economical way to stay cool during summer.
- Easily portable from room to room.
- Provided with wood-wool, moistened mechanically by pump for continuous supply of fresh, cool air.
- Adjustments for controlling humidity.
- Elegant air-flow-direction changer.

bajaj electricals limited
45-47, Veer Nariman Road, Bombay-1.
Branches all over India.

heros'-BE-117

అవును—
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
తలనొప్పి, పళ్ళు, పంటినొప్పి, ఒళ్లునొప్పులనీ
వెంటనే పోగొడ్తాయి
శాలోఫెన్‌లోని ఔషధాలు డాక్టర్లు సిఫారసు చేసేవే!
శాలోఫెన్ ఉన్నదాట బాధ ఉండదు.

ఇది అమృతాంజన్ లిమిటెడ్‌వారి తయారీ అని గుర్తు ఉంచుకోండి.

FDSA51664TE

ముగ్గురు మహిళలు. మూడు పూర్తిగా వేరైన అవసరములు. కనుక మూడు వేరైన ఉతికే పొడర్లు కావాలా?
"అవ్వే అవసరము లేదు." అంటారు మా పరిశోధనా సాంకేతిక నిపుణులు. "ఆ మూడు అవసరములను ఒక్కే ఉతుకు పొడరు ద్వారా తీరుద్దాము."
దాని ఫలితము:

క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

- క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పొడరు—దుస్తులను అతి తెల్లగా ఉతుకుటకు మేలు రకపు పదార్థము.
- క్రొత్త డెట్ అధవముగా బట్టలను శుభ్రపరచే శక్తి గలది. అంటివున్న మట్టిని కూడ వదలించి, రంగు బట్టలను ప్రకాశవంతముగా చేస్తుంది.
- క్రొత్త డెట్ యిచ్చే సమృద్ధియైన నురుగులో ఒక ప్రత్యేకమైన మృదువుగా చేయు పదార్థమున్నది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది మరియు చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

క్రొత్త పైకములు: రెట్లు 200. 400. 600. 800. 1000

మరికొన్ని నియోజక వర్గాల వోటింగ్ వివరాలు

పులివెందల

మొత్తం వోట్లు	84318
పోలయిన ఓట్లు	62673
వి. జనిరెడ్డి (కాం)	37742
ఎన్నికయినారు.	
డి. నారాయణరెడ్డి (ఇం)	22237
కె.సి నుబ్బన్న (కమ్యూ మార్క్సి)	767
డి. సోమన్న (ఇం)	289
కె జి ముద్దులేటిరెడ్డి (ఇం)	233
డి రామకృష్ణారెడ్డి (ఇం)	177
చెల్లనివోట్లు	1228

పీలేరు

మొత్తంఓట్లు	92621
పోలయినవి	68143
ఎం. సైవుల్లాబేగ్ (కాం)	42884
ఎన్నికయినారు.	
జి వి చంద్రశేఖర్‌రెడ్డి (ఇం)	21407
కువలయ్య (ఇం)	890
ఎన్ సిద్దులు (ఇం)	671
ఎస్ రామయ్యనాయుడు (ఇం)	658
చెల్లని ఓట్లు	1633

కడప

మొత్తంఓటు	94448
పోలయినవి	65456
జి రంగారెడ్డి (కాంగ్రెస్)	41628
ఎన్నికయినారు.	
జి. వెంకట్రామరెడ్డి (కమ్యూ)	19900
కె. అమ్జల్‌ఖాన్ (ఇం)	809
వి. ఆర్ గోపాలకృష్ణ (ఇం)	710
కె. యెల్లయ్య (ఇం)	534
నరసింహులు (ఇం)	406
రంగమ్మరెడ్డి (ఇం)	263
అబుల్ గఫూర్‌సాహెబ్ (ఇం)	216
చెల్లని వోట్లు	990

కాళహస్తి

మొత్తం ఓట్లు	97218
